# ఇండియన్ పాలిటీ

## సుప్రీంకోర్టు, హైకోర్టులు

**1.** కిందివాటిలో ఏ అంశాలకు సంబంధించిన కేసు(లను) స్వీకరించి, విచారించే అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే ఉంది?

1) కేంద్ర ప్రభుత్వం Vs రాష్ట్రం/రాష్ట్రాలు

2) కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం/రాష్ట్రాలు Vs రాష్ట్రం/రాష్ట్రాలు

3) రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాలు

4) ప్రాథమిక హక్కులపై వచ్చిన వివాదాలు

ఎ) 1, 2 మాత్రమే సరైనవి　　బి) 2, 3 మాత్రమే సరైనవి

సి) 1, 2, 3 సరైనవి　　డి) 1, 2, 3, 4 సరైనవి

**2.** కిందివారిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండి, పదవీవిరమణ తర్వాత రాష్ట్రపతి పదవికి పోటీచేసిన వారు ఎవరు?

ఎ) జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా　　బి) జస్టిస్ కోకా సుబ్బారావు

సి) జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య　　డి) జస్టిస్ పి.ఎన్. భగవతి

**3.** సుప్రీంకోర్టుకు తాత్కాలిక న్యాయమూర్తులను నియమించే అధికారం ఎవరికి ఉంది?

ఎ) రాష్ట్రపతి నియమిస్తారు.

బి) రాష్ట్రపతి అనుమతితో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమిస్తారు.

సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం ప్రకారం రాష్ట్రపతి నియమిస్తారు.

డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమిస్తారు.

**4.** రాజ్యాంగంలోని నిబంధన 143 కింది ఏ విషయాన్ని తెలియజేస్తుంది?

1) రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు.

2) సుప్రీంకోర్టు రాష్ట్రపతికి సలహా ఇచ్చే అధికారాన్ని కలిగి ఉంది.

3) సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి పాటించవచ్చు, పాటించకపోవచ్చు.

4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తరచూ రాష్ట్రపతిని సంప్రదించాలి.

ఎ) 1 మాత్రమే సరైంది　　బి) 1, 3 సరైనవి　　సి) 1, 2, 3, 4 సరైనవి　　డి) 1, 2, 3 సరైనవి

**5.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం భారత పార్లమెంటుకు ఉంది. హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది?

ఎ) పార్లమెంటుకు　　బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి

సి) రాష్ట్రపతికి　　డి) రాష్ట్రపతి సలహాపై గవర్నర్‌కు

**6.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించడంలో రాష్ట్రపతి రాజ్యాంగం ప్రకారం ఎవరినీ సంప్రదించాల్సిన అవసరం లేదు, అయినప్పటికీ కింది ఎవరి సలహాపై ఆధారపడి నియమిస్తారు?

ఎ) సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న వారు

బి) సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు

సి) కేంద్ర మంత్రిమండలి

డి) ఉపరాష్ట్రపతి



R-18-3-17

**7.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంలో 'సీనియారిటీ' నియమాన్ని మొదటిసారిగా ఏ సంవత్సరంలో ఉల్లంఘించారు?

ఎ) 1977 బి) 1978 సి) 1972 డి) 1973

**8.** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్/ సభ్యులను తొలగించడానికి రాష్ట్రపతి ఎవరితో విచారణ చేయిస్తారు?

ఎ) సుప్రీంకోర్టు బి) హైకోర్టు సి) జిల్లాకోర్టు డి) ట్రిబ్యునల్

**9.** కింది ఏ సందర్భంలో స్పెషల్ లీవ్ పిటిషన్ కింద సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం లేదు?

ఎ) హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బి) ట్రిబ్యునల్ తీర్పుపై

సి) సైనిక కోర్టులు ఇచ్చిన తీర్పుపై డి) ఏదీకాదు

**10.** సుప్రీంకోర్టు ప్రత్యేక పిన్‌కోడ్ (పోస్టల్ ఇండెక్స్ నంబర్) 110001. ఇది ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 1952 బి) 1976 సి) 2002 డి) 2013

**11.** భారత న్యాయవ్యవస్థ పితామహుడు ఎవరు?

ఎ) లార్డ్ రిప్పన్ బి) లార్డ్ కారన్ వాలీస్ సి) లార్డ్ కర్జన్ డి) లార్డ్ మేయో

**12.** నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) న్యూదిల్లీ బి) ముంబయి సి) భోపాల్ డి) లఖ్‌నవూ

**13.** కిందివాటిలో అత్యంత కిందిస్థాయిలోని అప్పిలేట్ కోర్టు ఏది?

ఎ) హైకోర్టు బి) జిల్లా కోర్టు

సి) మున్సిఫ్ కోర్టు డి) జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు

**14.** న్యాయవ్యవస్థ పరిధిని కుదించిన రాజ్యాంగ సవరణ చట్టం (లేదా) చట్టాలు....

1) 39వ రాజ్యాంగ సవరణ చట్టం, 1975

2) 19వ రాజ్యాంగ సవరణ చట్టం, 1966

3) 15వ రాజ్యాంగ సవరణ చట్టం, 1963

4) 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976

ఎ) 1, 3 సరైనవి బి) 1, 4 సరైనవి

సి) 1, 3, 4 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవి

**15.** కిందివాటిలో రిట్స్‌తో సంబంధంలేని రాజ్యాంగ నిబంధన(లు) ఏవి?

ఎ) నిబంధన 32 బి) నిబంధన 226 సి) నిబంధన 139 డి) నిబంధన 228

**16.** కిందివాటిని జతపరచండి.

A. జస్టిస్ బహర్ ఉల్ ఇస్లాం i) ఇతడిపై లోక్‌సభలో అభిశంసన తీర్మానం వీగిపోయింది

B. జస్టిస్ వి.రామస్వామి ii) రాజ్యసభలో అభిశంసన తీర్మానం నెగ్గింది

C. జస్టిస్ పాల్ డేనియల్ దినకరన్ iii) రాజ్యసభలో అభిశంసన తీర్మానంపై ఓటింగ్‌కు ప్రేమ్‌కుమార్ ముందే రాజీనామా చేశారు

D. జస్టిస్ సౌమిత్రసేన్ iv) రాజీనామా చేసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు

ఎ) A-iv, B-i, C-ii, D-iii బి) A-iv, B-i, C-iii, D-ii

సి) A-iii, B-i, C-iv, D-ii డి) A-iii, B-iv, C-i, D-ii

**17.** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్ ఎన్నికను న్యాయస్థానంలో సవాలు చేయరాదని చేసిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

ఎ) 24వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 39వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 42వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 45వ రాజ్యాంగ సవరణ చట్టం

**18.** 'రిట్లు' జారీచేసే విషయంలో సుప్రీంకోర్టు కంటే హైకోర్టు అధికార పరిధి....

ఎ) విస్తృతం
బి) సమానం
సి) తక్కువ
డి) రిట్లు జారీచేసే అధికారం లేదు

**19.** హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను ఎవరు నిర్ణయిస్తారు?

ఎ) భారత రాష్ట్రపతి
బి) రాష్ట్ర గవర్నర్
సి) భారత పార్లమెంటు
డి) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**20.** నేరస్థుడికి మరణశిక్షను ధ్రువీకరించే అధికారం కింది ఏ కోర్టుకు ఉంది?

ఎ) హైకోర్టు
బి) జిల్లా సెషన్స్ కోర్టు
సి) జిల్లా సివిల్ కోర్టు
డి) మున్సిఫ్ కోర్టు

**21.** సుప్రీంకోర్టులో తాత్కాలిక న్యాయమూర్తిగా నియమితులవడానికి ఎవరు అర్హులు?

1) హైకోర్టు సాధారణ న్యాయమూర్తి
2) సుప్రీంకోర్టులో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి
3) రాష్ట్రపతి దృష్టిలో సుప్రసిద్ధ న్యాయవేత్త
4) అటార్నీ జనరల్

ఎ) 1 మాత్రమే సరైంది
బి) 2 మాత్రమే సరైంది
సి) 1, 2, 3 సరైనవి
డి) 1, 2 సరైనవి

**22.** గ్రామ న్యాయాలయాల చట్టం 2009లో అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం కింది ఏ న్యాయాధికారి న్యాయ విచారణ చేస్తారు?

ఎ) ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్
బి) ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్
సి) సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్
డి) సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్

**23.** భారత రాజ్యాంగంలో సబార్డినేట్ కోర్టుల గురించి తెలియజేసే నిబంధనలు ఏవి?

ఎ) 226 – 233
బి) 229 – 237
సి) 235 – 237
డి) 233 – 237

**24.** రాజ్యాంగ నిబంధన 244 ప్రకారం హైకోర్టుకు నియమించే అదనపు న్యాయమూర్తుల పదవీ కాలం ఎంత?

1) 62 సంవత్సరాలు నిండే వరకు
2) 2 సంవత్సరాలు
3) 65 సంవత్సరాలు నిండే వరకు
4) 5 సంవత్సరాలు

ఎ) 1, 2 సరైనవి
బి) 2 మాత్రమే సరైంది
సి) 2, 3 సరైనవి
డి) 3, 4 సరైనవి

**25.** కిందివాటిలో హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులవ్వడానికి అవసరం లేని అర్హత ఏది?

ఎ) భారత పౌరుడై ఉండాలి.
బి) ఏదైనా హైకోర్టులో కనీసం 10 సంవత్సరాలు న్యాయవాదిగా అనుభవం ఉండాలి.
సి) రాష్ట్రపతి దృష్టిలో మంచి న్యాయవేత్త అయ్యి ఉండాలి.
డి) ఏదీకాదు

**26.** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల వేతనాలను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. అయితే వారి పెన్షన్‌ను ఏ నిధి నుంచి చెల్లిస్తారు?

ఎ) రాష్ట్ర సంఘటిత నిధి
బి) కేంద్ర ప్రభుత్వ సంఘటిత నిధి
సి) రాష్ట్ర ప్రభుత్వ ఖాతా
డి) కేంద్ర ప్రభుత్వ ఖాతా

**27.** న్యాయమూర్తుల ప్రవర్తనపై పార్లమెంటు కింది ఏ సందర్భాల్లో మాత్రమే చర్చించగలదు?

ఎ) బడ్జెట్ సమావేశాలు
బి) అభిశంసన తీర్మానంపై చర్చ
సి) ఉభయసభల సంయుక్త సమావేశం
డి) పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

**28.** భారత రాజ్యాంగంలోని నిబంధన 146 ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. అయితే, వీటికి సంబంధించి సరైంది ఏది?

ఎ) పార్లమెంటులో చర్చ ఉంటుంది, ఓటింగ్ ఉండదు.
బి) చర్చ ఉండదు, ఓటింగ్ ఉంటుంది.
సి) చర్చ, ఓటింగ్ రెండూ ఉంటాయి.
డి) చర్చ, ఓటింగ్ రెండూ ఉండవు.

**29.** భారత అటార్నీ జనరల్ జీతభత్యాలను భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరైనవి ఏవి?

ఎ) చర్చించవచ్చు, ఓటింగ్ ఉంటుంది.
బి) చర్చించవచ్చు కానీ, ఓటింగ్ ఉండదు.
సి) చర్చ, ఓటింగ్ రెండింటికీ అవకాశం లేదు.
డి) చర్చ ఉండదు కానీ, ఓటింగ్ ఉంటుంది.

**30.** రాజ్యాంగ నిబంధన 137 సుప్రీంకోర్టుకు ఉన్న కింది ఏ అధికారాన్ని తెలియజేస్తుంది?

ఎ) న్యాయ సమీక్షాధికారం
బి) పునః సమీక్షాధికారం
సి) సలహారూప అధికారం
డి) అప్పీళ్ల విచారణాధికారం

**31.** సుప్రీంకోర్టు విచక్షణపై ఆధారపడిన అప్పీలు ఏది?

ఎ) సివిల్ అప్పీలు
బి) క్రిమినల్ అప్పీలు
సి) రాజ్యాంగ సంబంధమైన అప్పీలు
డి) స్పెషల్ లీవ్ పిటిషన్/ సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతితో అప్పీలు

**32.** కేంద్ర – రాష్ట్రాల మధ్య ఏర్పడిన వివాదం- (సుప్రీంకోర్టు విచారణకు వచ్చిన మొదటి కేసు) 'కేంద్రం Vs పశ్చిమ్‌బంగ రాష్ట్ర ప్రభుత్వం కేసు' ఇది ఏ సంవత్సరంలో సుప్రీంకోర్టు విచారణకు వచ్చింది?

ఎ) 1961 బి) 1966 సి) 1969 డి) 1971

**33.** భారతదేశంలో ఏకీకృత న్యాయవ్యవస్థ ఉంది అనడానికి నిదర్శనం.....

1) సుప్రీంకోర్టు పాలనా పర్యవేక్షణలోనే అన్ని హైకోర్టులు పనిచేస్తాయి.
2) కేంద్ర – రాష్ట్రాల మధ్య న్యాయ అధికారాల విభజన జరగలేదు.
3) అన్ని రాష్ట్రాల హైకోర్టుల్లో ఒకే సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఉంది.
4) హైకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.

ఎ) 1, 2 సరైనవి
బి) 1, 2, 3 సరైనవి
సి) 1, 3, 4 సరైనవి
డి) 1, 2, 3, 4 సరైనవి

**34.** న్యాయమూర్తుల నియామకానికి 'కొలీజియం వ్యవస్థ' (1993) ను ప్రారంభించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

ఎ) జస్టిస్ పి.ఎన్. భగవతి
బి) జస్టిస్ జె.ఎస్. వర్మ
సి) జస్టిస్ పి. సదాశివం
డి) జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య

**35.** భారత సుప్రీంకోర్టును ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన న్యాయస్థానంగా వర్ణించిన రాజ్యాంగ పరిషత్ సభ్యుడు?

ఎ) గోపాలస్వామి అయ్యంగార్
బి) టి.టి. కృష్ణమాచారి
సి) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
డి) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్

**జవాబులు**

**1-సి; 2-బి; 3-బి; 4-డి; 5-సి; 6-సి; 7-డి; 8-ఎ; 9-సి; 10-డి; 11-బి; 12-సి; 13-బి; 14-బి; 15-డి; 16-ఎ; 17-బి; 18-ఎ; 19-సి; 20-ఎ; 21-డి; 22-ఎ; 23-డి; 24-ఎ; 25-సి; 26-బి; 27-బి; 28-ఎ; 29-ఎ; 30-బి; 31-డి; 32-ఎ; 33-డి; 34-బి; 35-సి.**

★ 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ట్రిబ్యునళ్లను రాజ్యాంగంలోని XIV – A భాగంలో చేర్చారు.

★ సుప్రీంకోర్టు న్యాయమూర్తులపై పార్లమెంటులో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత దానిపై విచారణకు సభాధ్యక్షుడు ఒక కమిటీని నియమిస్తారు. దానిలో ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఒక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఒక ప్రసిద్ధ న్యాయవేత్త ఉంటారు.

★ దుష్ప్రవర్తన, అసమర్థత కారణాలపై న్యాయమూర్తులను అభిశంసన తీర్మానం ద్వారా పార్లమెంటు ఆమోదంతో రాష్ట్రపతి తొలగించాలని అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించారు.

**రచయిత: డాక్టర్ ఎం. భాస్కర రాజు**

www.eenadupratibha.net

www.eenadupratibha.net